నగర నిజం దిన పత్రికలో
పని చేయుటకు విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది ఫోన్
నెంబర్ కు చేయగలరు.
8247467562
www.nagaranijam.com
nagaranijam@gmail.com

నగరనిజం
www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 13 సంచిక : 59 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 22 గురువారం,నవంబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# గత కెసిఆర్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఎలాంటి పథకాలు అమలు చేయలేదు

**రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి కందుకూరు మండలం మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి**





కందుకూరు,మే 21(నగర నిజం) : గత కెసిఆర్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఎలాంటి పథకాలు అమలు చేయలేదని రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి,కందుకూరు మండలం మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ లు ఆరోపించారు.బుధవారం మండల పరిధిలోని బాచుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధించిన భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టడం జరిగింది.అందులో బాచుపల్లి గ్రామంలో 23 మందికి ఇల్లు మంజూరు కావడం జరిగింది.మాజీ శాసనసభ్యులు మహేశ్వరం ఇంచార్జ్ కెఎల్ఆర్ పర్యవేక్షణలో వారికీ భూమి పూజ చేయడం జరిగిందన్నారు.ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో లబ్దిదారులకు వారు కలసి శంకుస్థాపనలు చేశారు.గత ప్రభుత్వంలో నిరుపేదలకు ఎవరికి కూడా ఇల్లు కాని, దళితబంధు కానీ ఎలాంటి పథకం కూడ నిరుపేదలకు చెందలేదని వారు దుయ్యబట్టారు.మన ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు కానీ ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,సన్న బియం ఇలాంటి ఎన్నో పథకాలతో ప్రజల కల్లల్లో ఆనందాలు నింపుతూ ముఖ్యమంత్రి పల్లు కార్యక్రమాలు చేస్తున్నారని వారు కొనియాడరు.అదే విధంగా ఇంకా ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లలో లబ్ధి పొందని రాని నిరుపేదలకు కూడ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని చెబుతూ భూమిపూజలో పాల్గొనడం జరిగింది.ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మలగల విజయ్,సభ్యులు అనేగౌని నవీన్ గౌడ్,ఎర్ర మాధవి,యుగంధర్ రెడ్డి,బాల మలేష్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షుడు చేవులపల్లి కృష్ణ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తుల వెంకటేష్,భూత్ అధ్యక్షుడు కత్తుల రాజశేఖర్,మరియు పార్టీ నాయకులు కత్తుల శ్రీశైలం,పగడాల సుధాకర్,ఎర్ర రాములు,పేదిగాని జాన్,మంఖాల రాజు, కత్తుల నరేందర్,పిరికిరాల కుమార్, కందుకూరి కృష్ణ,కందుకూరి అంజయ్య, మద్దెల శ్రీశైలం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మాదాపూర్ లో...**

**కందుకూరు మండల పరిధిలోని**

మాదాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలు బుధవారం రోజున అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణము మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేయడం జరుగింది.గ్రామానికి 40 ఇల్లు మంజూరు కావడం జరిగిందని స్పెషల్ ఆఫీసర్ మహమ్మద్ షైక్ షైన్,పంచాయితి కార్యదర్శి సురేశ్ లు తెలిపారు.అందులో 17 మంది అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు గ్రామ స్పెషల్ ఆఫీసర్ మహమ్మద్ షైక్ షైన్,గ్రామ సెక్రటరీ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆదిమూలం శ్రీకాంత్ చారి, కమిటీ సభ్యులు అనిల్,ప్రవీణ్,లావణ్య రెడ్డి, సంతోష,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం,గ్రామ కారోబార్ శ్రీధర్ పాల్గొని పత్రాలు అందచేయడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



కొల్లాపూర్ మే 21 ( నగరనిజం ప్రతినిధి) పానుగల్ మండల మాజీ వైస్ ఎంపీపీ కవిత దశరథం నాయుడు ఆహ్వానం మేరకు బుసిరెడ్డిపల్లి గ్రామంలో శివ ప్రసాద్- పద్మజ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల మాజీ ఎంపీపీ యం శ్రీధర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జ్యోతినందన్ రెడ్డి, అడ్వకేట్ రవికుమార్, చంద్రశేఖర్ నాయక్, వెంకటయ్య నాయుడు, వీర సాగర్, నిరంజన్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు సైకిళ్ళ వితరణ చేసినా కందుకూరు లయన్స్ క్లబ్



కందుకూరు,మే 21 (నగర నిజం) : లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు తరపున సిఫారసు చేసిన దెబ్బడగూడ గ్రామానికి చెందిన ఇద్దరు నిరుపేద విద్యార్థులు సురక్షిత,ప్రవీణలకు ఉచితంగా ఈ సైకిళ్లను అందజేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి గోల్డెన్ జూబ్లీ సందర్భంగా 60 సైకిళ్లను అరువై మంది పేద బాలికా విద్యార్థులకు వారు అందించారు.ఇందులో భాగంగా కందుకూరు క్లబ్ తరపున ఇద్దరు అమ్మాయిలను ఎంచుకొని పంపడం జరిగిందని,ఒక్కొక్క సైకిల్ ఖరీదు దాదాపు పదివేల వరకు ఉంటుందని లయన్స్ క్లబ్ కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్త తెలిపారు.ఆ క్లబ్ యొక్క 60 సంవత్సరాల గుర్తుగా 60 సైకిళ్ళు క్లబ్ ఆద్వర్యంలో పంపిణి చెయడం జరిగిందని తెలిపారు.ఈ సైకిల్ ఒక్కొక్కటీ ఒక్కొక్క సభ్యులు స్పాన్సర్ చేయడం జరిగిందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి లయన్ వైస్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి,జిల్లా అదనపు కార్యదర్శి తాళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి...తల సేమియా బాధితులకు ప్రాణం పోయండి -కందకట్ల సిద్దు రెడ్డి

**రక్తం అందక చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి ఆవేదన**

**రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపు**





రాజేంద్రనగర్, మే 21(నగరనిజం ప్రతినిధి):సామాజిక సేవా కార్యక్రమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న శంషాబాద్ యువకుడు... ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి తల సేమియా బాధితులకు అండగా నిలుస్తున్నారు. తల సేమియా బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఆయన సామాజిక మాధ్యమాల ద్వారా యువతకు పిలుపునిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శివరాంపల్లి వద్ద ఉన్న తల సేమియా బాధితుల కేంద్రాన్ని కందకట్ల సిద్దు రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తల సేమియా బాధిత చిన్నారులను చూసి ఆయన చలించిపోయారు. దీంతో తల సేమియా బాధితులను ఆదుకోవడానికి రక్తదానం ఒక్కటే మార్గమని గుర్తించిన ఆయన.... రక్తదానం కోసం సామాజిక ఉద్యమాన్ని చేపట్టారు. ప్రతి ఏటా తల సేమియా బాధిత చిన్నారులు సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని కందకట్ల సిద్దు రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రక్తదానం చేయడం ద్వారా చిన్నారులకు ఊపిరి పోయాలని ఆయన సామాజిక మాధ్యమాల ద్వారా యువతకు పిలుపునిస్తున్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అందువల్ల నేటి యువత తల సేమియా బాధితులను ఆదుకోవడానికి ఒక ఉద్యమంలా రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రక్తం అందక ఎందరో చిన్నారులు తల సేమియా వ్యాధితో ప్రాణాలు కోల్పోతుండడం అత్యంత బాధాకరమన్నారు. చాలామంది చిన్నారులు పుట్టుకతోనే ఈ వ్యాధి బారిన పడుతుండడం పట్ల కందకట్ల సిద్దు రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక స్తోమత లేని ఎందరో నిరుపేదలు తల సేమియా సోకిన తమ పిల్లలకు వైద్యం చేయించుకోలేక విలవిలలాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో నేటి యువత రక్తదానం విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించడానికి తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రక్తదానం విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించడానికే తాను సామాజిక మాధ్యమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సిద్దు రెడ్డి స్పష్టం చేశారు.

# శంషాబాద్‌లో భారీ వర్షం

**తడిసి ముద్దయిన పలు కాలనీలు**

**జలమయమైన రోడ్లు**



రాజేంద్రనగర్, మే 21(నగరనిజం ప్రతినిధి):అల్పపీడనం ప్రభావంతో రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో బుధవారం నాడు భారీ వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురవడంతో శంషాబాద్ తో పాటు శంషాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు జలమయమయ్యాయి. వేసవి తాపంతో ఉక్కపోతతో అల్లాడుతున్న జనానికి హఠాత్తుగా కురిసిన వర్షం ఉపశమనం కలిగించింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంతో శంషాబాద్ తో పాటు తొండుపల్లి, ఊటుపల్లి, నర్కూడ తదితర గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. దీంతో శంషాబాద్ విమానాశ్రయం పరిసర గ్రామాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దట్టమైన మేఘాలు అలముకోవడంతో గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడుతున్న జనం.... మారిన వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. అల్పపీడనం ప్రభావంతో మరో మూడు నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని నిపుణులు ప్రకటించారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? నిధుల కోరుతానా!

**నడిరోడ్డుపై తెరిచి ఉన్న మ్యానువోల్**

**పూర్తిగా పూర్తి చేసేది ఎన్నడో**

**స్థానికులకు ఇబ్బందికరంగా మారిన సగం రోడ్డు ఇలాంటి సగం పనులు మునుపు ఎన్నడూ చూడలేదు బుగ్గోని గూడ గ్రామస్తులు**



షాద్ నగర్ ప్రతినిధి మే 21 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూరు ఉమ్మడి గ్రామపంచాయతీ బుగ్గోనీగూడ గ్రామంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? నిధుల కోరుతనా! అసంపూర్తిగా రోడ్డు పనులు. పూర్తి చేసేది ఎన్నడో, మ్యానువోల్ తెరిచి ఉండడంతో చిన్నపిల్లలకు ప్రమాదంగా మారింది. వివరాల్లోకి వెళితే బుగ్గోని గూడ గ్రామపంచాయతీ హనుమాన్ టెంపుల్ కు వెళ్లే సీసీ రోడ్డు మార్గం ఇబ్బందికరంగా మారింది. సగం వరకు పనులు పూర్తి చేశారు. మిగతా సగం వదిలేశారు. ఈ పరిస్థితులతో నిత్యం అటుగా వెళ్లే చిన్నపిల్లలకు ప్రమాదకరంగా మారింది మ్యానువోల్ తెరిచి ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉన్నది అని స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

**మా ఇబ్బందులు తొలగించండి మహాప్రభు**

సీసీ రోడ్డు సగం పూర్తి అవ్వడంతో మ్యానువోల్ తెరిచి ఉండడంతో ప్రమాదం పొంచి ఉన్నది. వర్షాలు పడ్డప్పుడు తెరిచిన మ్యానువోల్ ద్వారా రోడ్డుపై ఉన్న చెత్త చెదారమంతా, అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ లోకి వెళుతున్నది. కనుక తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి. సగం కాంక్రీట్ రోడ్ ని పూర్తి చేయవలసిందిగా కోరుచున్నాము. బుగ్గోనిగూడ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# పాఠశాలల పునః ప్రారంభం రోజునే విద్యార్థి చేతికి పాఠ్యపుస్తకాలు: డీఈవో ఏ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా మే 21 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రభుత్వ పాఠశాలల్లో చదివివే విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరం పునః ప్రారంభం రోజునే పాఠ్య పుస్తకాలు అందజేసేందుకు చర్యలు చేపట్టినట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పాఠ్యపుస్తకాల గోదాం నుండి 20 కేజీబీవీలు, 28 రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలకు తరలించే పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని డిఈవో రమేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... వచ్చేనెల జూన్ 12న ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభిస్తారన్నారు. ఆరోజు నాటికి విద్యార్థి చేతిలో పుస్తకాలు ఉండేందుకు గాను అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. 1వ తరగతి నుంచి 10 తరగతి వరకు పూర్తిస్థాయిలో ఇస్తున్నట్టు వివరించారు. పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేజీబీవీలు, గురుకుల పాఠశాలలకు నేరుగా జిల్లా స్థాయి నుండి చేరవేస్తున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ లకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీ చేసిన వాటి వివరాలను రిజిస్టర్లో పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ, జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 70390 మంది విద్యార్థులకు 3,98,660 పాఠ్యపుస్తకాలు అవసరం కాగా ఇప్పటివరకు 80% పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయని, ఈనెల చివరి వరకు మండలాలకు చేరవిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెక్ట్స్ బుక్ మేనేజర్ మానపాడు నరసింహ, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, వెంకటేశ్వర్లు శెట్టి, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని ఆధునిక టెక్నాలజీ వైపు నడిపించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి**



హైదరాబాద్ మే 21 (నగరనిజం న్యూస్ ) భారతదేశాన్ని ఆధునిక టెక్నాలజీ వైపు నడిపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని , ఆయన ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ వ్యవస్థ టెలికాం విప్లవం కంప్యూటర్ రంగానికి ఆయన అందించిన ప్రోత్సాహం చాలా గొప్పవని, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి కొనియాడారు. భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా...గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాన్సర్ భాధితుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షులు ఎంఎల్సి మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు, మాజీ ఎంపీ వి. హనుమంత రావు , మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ , రాష్ట్ర మత్స్యకారుల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ , రాష్ట్ర %వీ=జు×ూ% వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషి , మరియు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖాలీద్ పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది...ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ గారు భారతదేశాన్ని ఆధునిక టెక్నాలజీ వైపు నడిపించిన గొప్ప నాయకుడని, ఆయన ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ వ్యవస్థ టెలికాం విప్లవం కంప్యూటర్ రంగానికి ఆయన అందించిన ప్రోత్సాహం చాలా గొప్పవని, కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పలు జిల్లాల,నియోజకవర్గాల, మండలాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్నా హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

**పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్**

**ఎమ్మెల్యే జీయంఆర్ ఆదేశాల మేరకు 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు**



మే 21, (నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన నీలి సుజాత భర్త నీలి బాలరాజ్ కు 60,000(అరవై వేల రూపాయల)విలువగల చెక్కును కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మంజూరు చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్,మాజీ ఉప సర్పంచ్ నీలి నరసింహులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి,వేముల జయన్న,మాజీ వార్డ్ మెంబర్ రవీందర్ రెడ్డి,బాలన్న,బేరి నాగన్న,కౌకుంట్ల మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ నజీర్,యువకులు యండి.నసీర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నందిగామ మండలానికి సుడిగాలి పర్యటనకు ఎమ్మెల్యే రాకా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**



**షాద్నగర్ ప్రతినిధి మే 21 నగర నిజం నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ , అంతిరెడ్డిగూడ , జంగోనిగూడ గ్రామాలల్లో నిర్వయిస్తున్న జై భీమ్ జై భారత్ జై సమ్మిదాన్ కార్యక్రమం మరియు ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ పాల్గొననున్నారు . కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయగలరని మనవి. ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ పేర్కొన్నారు.**

# నేతుల భరత్ కుమార్ భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబానికి అండగా ఉంటానని హామీ

**అంత్యక్రియలకు దగ్గర ఉండి ఏర్పాట్లు చేసిన మెకానిక్ శ్రీను**




వనపర్తి జిల్లా: నగర నిజం మే 21 వనపర్తి పట్టణం లోని 22 వ వార్డు భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉండే నేతుల మహేశ్వరీ కుమారుడు నేతుల భరత్ కుమార్ గద్వాల జిల్లా ఇటిక్యాల మానవపాడు మధ్యలో రైల్వే ట్రాక్ పై అనుమానాస్పదంగా మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని కాలనీవాసులు ద్వారా సమాచారం తెలుసుకున్న వనపర్తి పట్టణ 22వ వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను కి తెలియజేయగా వెంటనే భగత్ సింగ్ నగర్ కాలానికి వెళ్లి అక్కడ మృతుడి తల్లి తో ఫోన్లో మాట్లాడి అక్కడె ఉన్న అధికారులతో కూడా ఫోన్లో మాట్లాడి త్వరగా పోస్ట్ మార్టం జరిగేలా చూశారు. ప్రభుత్వ వాహనంలో భగత్ సింగ్ నగర్ కి వచ్చిన పార్థివ దేహాన్ని మెకానిక్ శ్రీను స్వయంగా అంబులెన్స్ లో నుంచి పార్థివదేహాన్ని బయటకి తీసి వారి ఇంటి వరకు కాలనీవాసులతో కలిసి తీసుకుపోవడం జరిగింది. పార్థివ దేహానికి పూలమాలవేసి మీ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అందంగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. మెకానిక్ శ్రీను అక్కడే ఉండి అంత్యక్రియలు జరిపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాలనీవాసులు బాధాకరమైన హృదయాలతో పాల్గొనడం జరిగింది.

# భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వర్ధంతి వేడుకలు

**భారతదేశంలో ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన మహానేత రాజీవ్ గాంధీ**

**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**

**జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్**




అక్బర్ పేట భూంపల్లి మండ లం, మే,21,(నగరనిజం): అక్బర్ పేట భూంపల్లి మండ లం, మే,21,(నగరనిజం): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి 34వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ అతి చిన్న వయసులో భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రిగా స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ పదవి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. భారతదేశంలో ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన మహా నాయకుడు స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ అని తెలిపారు. రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన ఐటీ విప్లవం ద్వారా భారతదేశం ఈరోజు ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని తెలియజేశారు. 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించిన నాయకుడు రాజీవ్ గాంధీని అలాగే అనేక సంస్కరణలను తన హయాంలో రాజీవ్ గాంధీ తీసుకోవచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనాపురం బాలు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, కూడా వెల్లి డైరెక్టర్ కడవెరుగు నాగరాజు, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడవెలుగు రమేష్, బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఉత్తమ నరేష్, కూతురి చందు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాజుల రమేష్, దేవర మైపాల్ యాదవ్, ఎదురు బాలరాజు, తిప్పనిపోయిన స్వామి, తిప్పన బోయిన పున్నవ్వ, తిప్పనబోయిన విజయ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే ,21,(నగరనిజం): రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆదేశాల మేరకు ఈరోజు గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మరియు డైరెక్టర్ సయ్యద్ బాబా , వంటిమామిడి కృష్ణ ,శాంతం స్వామిలు , శ్రీనివాస్ గౌడ్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీకి నివాళులర్పించి వారిని స్మరించుకోవడం జరిగింది

# దివంగత రాజీవ్ స్పూర్తితో..యువత దేశ ఐక్యత, సమగ్రతలపై దృష్టి పెట్టాలి

**మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌ది**


**గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,21,(నగర నిజం): దివంగత ప్రధానీ రాజీవ్ గాంధీ స్పూర్తితో యువత దేశ ఐక్యత సమగ్రతలపై దృష్టి సారించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లోని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను దేశ ప్రజలు ఎన్నడూ మర్చిపోరని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించిన ఉగ్రమూకలను మట్టుబెట్టించిన ఘనత వారికే దక్కుతుండగా, చివరకు వారి తుపాకి గుండ్లకు బలైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు 33% రిజర్వేషన్లు, యువతకు18 ఏళ్లకు ఓటు హక్కు, పంచాయతీలకు నేరుగా నిధులు చేర్చిన ఘనత దివంగత రాజీవ్ గాంధీకి దక్కుతున్నట్లు తెలిపారు. అయితే దేశాన్ని ఆధునికరించాలనే లక్ష్యంతో కంప్యూటరీకరణపై దృష్టి సాధించగా, టెలి కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. సమాచార విప్లవ పితామహుడుగా రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. అయితే కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశాన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు పేరిట విభజించి పాలిస్తున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ,సుఖేందర్ రెడ్డి ,నక్క రాములు, కర్ణకర్ రెడ్డి, గుంటుకు శీను, గాడేపల్లి శీను, నక్క రేగొండ గౌడ్, అజ్గర్, కిష్ఠ రెడ్డి, ఆంజాత్, ఉడెం శ్రీను, చేపల శేఖర్, డప్పు గణేష్, శివులు, జహంగీర్ ,హసన్ ,బాల్రెడ్డి, అరుణ్, మహంకాళి చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి దంపతులకు సన్మానించిన నాయకులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,21,(నగర నిజం): ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డి, ఉమా, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్. నూనె కుమార్ యాదవ్,మాజీ ఏఎంసి డైరెక్టర్ ప్రవీణ్. మైపాల్ రెడ్డి. సుధాకర్ రెడ్డి. ఆర్ఎంపి భూపతి. కృష్ణ. రాము. కోటి స్వామి. యాదగిరి. ల్యాబ్ రాము. తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శెట్టి రంగారావు



ఖమ్మం: మే 21, ( నగరం నిజం ప్రతినిధి):ఖమ్మం వైరా రోడ్డులోని ఎస్.ఆర్.గార్డెన్స్ ఫంక్షన్ హాలులో నేహా-అభినవ్ రెడ్డిల పెళ్లి బుధవారం ఉదయం ఘనంగా జరిగింది.పోట్ల రమేష్ -శ్రీమతి మధు దంపతుల కనిష్ఠ పుత్రిక నేహా పెళ్లి కొణతం నరేందర్ రెడ్డి -పద్మలత దంపతుల ఏకైక పుత్రుడు అభినవ్ రెడ్డితో జరిగింది,ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి,కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకుడు శెట్టి రంగారావు,ఆయన మిత్రులు పోట్ల నాగేశ్వరరావు,బానోత్ భిక్షపతి నాయక్,గుండపనేని నాగేశ్వరరావులతో పాటు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నేలకొండపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహం పై నిర్లక్ష్యం తగదు,



ఖమ్మం: మే 21, ( నగర నిజం ప్రతినిధి ):నేలకొండపల్లి లో ప్రభుత్వ గ్రామ పంచాయతీ స్థలం లో పెట్రోల్ బంక్ కు స్థలము అద్దెకు ఇచ్చారుఆ స్థలం ప్రక్కన చాకలి ఐలమ్మ విగ్రహం నెలకొలిపినారు, రోడ్డు పనుల్లో ప్రక్కకు జరిపిన, తరువాత సరిచేస్తాము అన్నారు పనులు అయినా తరువాత విగ్రహం ను సరి చేయలేదు, ఇప్పుడు కూడా విగ్రహం మురికి కాలువ వైపు చూస్తూ ఉంది, తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ కు ప్రాధాన్యత ఇచ్చింది, అటువంటి పోరాటం యోధురాలు విగ్రహం పై నిర్లక్ష్యం సరి కాదు తక్షణమే విగ్రహం ను సరి చేసి రోడ్డు వైపు కు విగ్రహం ఉండేలా చూడాలి చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది, చాకలి ఐలమ్మ విగ్రహం ను సరి చేసి సరైన గౌరవం ఇవ్వాలి అని పసుమర్తి శ్రీనివాస్ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మండల, జిల్లా అధికారులు దృష్టి కి తీసుకెళ్లారు.

# స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,





ఖమ్మం: మే 21, ( నగరం నిజం ప్రతినిధి):ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మన ప్రియతమనేత భారతదేశ మాజి ప్రధాని వారి దూరదృష్టితో ఆదునిక భారత నిర్మాణానికి బాటలు వేసిన మార్గదర్శి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి 34వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని పూలు వేసి వారి ఆత్మకి శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించి ఘన నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాజీ ఏం ఎల్ సి పొట్ల.నాగేశ్వరరావు వారితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వో నుంచి జిపిఓ ఆప్షన్‌లో అవ్వక తవకలు..?

ఖమ్మం: మే 21, ( నగర నిజం బ్యూరో): ఖమ్మం జిల్లా లోని గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను నిర్వీర్యం చేసి వీఆర్వో లను అనేక శాఖలు పంపిన విషయం విధితమే. ప్రస్తుత సిఎం రేవంత రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాల మేరకు గతంలో రద్దైన వీఆర్వో వ్యవస్థను జి పి ఓ గా మార్చి రెవెన్యు వ్యవస్థలో ప్రతి గ్రామానికి అర్హత కలిగిన ఒక రెవెన్యూ అధికారిగా జి పి ఓ ను నియమిస్తున్న సంగతి తెలిసిందే. ఈ విషయమై గత నెలలో గూగుల్ షీట్ ద్వారా ఆప్షన్స్ ఇవ్వమని కోరినది. ఈ ఆన్లైన్ ఫారంలో స్థానిక జిల్లా ను అనగా స్వంత జిల్లాను నమోదు చేయమని కోరినారు. కానీ కొందరు వీఆర్వో లు స్వంత జిల్లా పేరు ను రాయకుండా ప్రస్తతం ఉంటున్న ఖమ్మం జిల్లా తమ స్వంత జిల్లా గా నమోదు చేశారు. అటువంటి వారి ఎస్ ఆర్ (సర్వీస్ రిజిష్టరు) మరియు స్టానికత పరిశీలించకుండానే జిల్లా యంత్రాగం వారిని ఖమ్మం జిల్లా వారిగా చూపిస్తూ సి సి ఎల్ ఏ కార్యాలయమునకు నివేదిక సమర్పించినారు. దీని వలన స్థానిక వీఆర్వో లకు చాలా అన్యాయం జరుగుతుంది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఏర్పడి సుమారు 9 సం?లు కావస్తుంది. అయిననూ కూడా భద్రాద్రి స్థానాకేత కల్గిన వీఆర్వో లు అన్యాయంగా ఖమ్మం జిల్లా లో ఉండుటకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం వీఆర్వో లను రద్దు చేసినప్పుడు ఖమ్మం జిల్లా లో ఖాళీలు లేక సుమారు వ%శీ%ద మందిని భద్రాద్రి జిల్లా మరియు మహబూబాబాద్ జిల్లాలు కేటాయించడం వలన సుమారు మూడు సం.ఎల నుండి కుటుంబలకు దూరంగా ఉంటూ. ఇబ్బందులు పడుతుంటే, ఖమ్మం జిల్లా స్టానికులు కాని వారు మాత్రం జిల్లా కేంద్రం లో ఉంటున్నారు. కావున జి పి ఓ ఆప్షన్లు ఇచ్చిన వారి అందరివి ఎస్ ఆర్ లు పరిశీలించి వారి స్టడీ సర్టిపికేట్స్ పరిశీలించి వారి జిల్లాను నిర్ణయించి అవకతవలు లేకుండా చూడాల్సిందిగా ఖమ్మం జిల్లా స్థానిక వీఆర్వో లు కోరుతున్నారు.

# నేలకొండపల్లి మండల కేంద్రం లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించిన ఎన్నేపూసల సీతారాములు



ఖమ్మం: మే 21, ( నగర నిజం ప్రతినిధి ):వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో మనందరం నడవలన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య,వంగవీటి నాగేశ్వరరావు,కుక్కల హనుమంతరావు, జెర్రిపోతుల సత్యనారాయణ,మామిడి వెంకన్న దోసపాటి శేఖర్ రెడ్డిమళ్ల బాబురెడ్డి మైసా శంకర్ మోర మల్లయ్య గుండా బ్రహ్మం,చిట్టెంచెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్నగర్ ప్రతినిధి మే 21 నగర నిజం షాద్ నగర్ మున్సిపాలిటీ కేంద్రంలోని రాజీవ్ గాంధీ 34 వర్ధంత ఫరూక్ నగర్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే శంకర్ నివాళులర్పించారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బ్రెడ్ పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. అతిపిన్న వయసులోనే ప్రధాన మంత్రి పదవిని అధిష్ఠించిన రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తుకు నాడు నాటిన అభివృద్ధి మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయనీ అన్నారు. ఆయన దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్థిక వ్యవస్థ సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు, పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్ఠత వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారనీ, 21వ శతాబ్దిలో దేశాన్ని నూతన పథంలో నడిపించేలా దిశానిర్దేశం చేశారన్నారు. ఆయన యువతరంలో శక్తిమంతమైన మార్పును ఆకాక్షించి కంప్యూటర్ యుగానికి నాంది పలకడంతో ఇప్పుడు దేశం ప్రగతి దిశలో పయనిస్తోందనీ నాటి ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ ముష్కరుల చేతిలో హత్యకు గురవడంతో దేశ ప్రజల ఆకాంక్ష, ఒత్తిడి మేరకు ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ 1984 అక్టోబర్ 31న భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టారనీ వివరించారు. 1984 డిసెంబర్ లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో రాజీవ్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ రికార్డు స్థాయిలో 414 స్థానాలు గెలిచిందనీ దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే ప్రధానలక్ష్యంతో 'పబ్లిక్ కాల్ ఆఫీస్' (పీసీఓ) విధానాన్ని ప్రవేశ పెట్టడంతో సాధారణ ప్రజలకు కూడా కమ్యూనికేషన్ కనెక్ట విటీ పెరిగింది. రాజీవ్ ప్రభుత్వం అత్యాధునిక టెలి కమ్యూ నికేషన్ టెక్నాలజీని దేశీయంగా అభివృద్ధి చేయడానికి 1984లో 'సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్' స్థాపించిందనీ 19855 విద్యను సార్వత్రికీకరించడానికి ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ'ని ప్రారంభించారనీ దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఓపెన్ యూనివర్సిటీల ప్రారంభానికి ఇది స్ఫూర్తిగా నిలిచిందన్నారు. బడుగు, బల హీన వర్గాలకు ప్రయోజనం కలిగేలా జాతీయ విద్యా విధా నాన్ని విస్తరించాలనే లక్ష్యంతో 1986లో రాజీవ్ గాంధీ దేశంలో 'జవహర్ నవోదయ విద్యాలయాల'ను ప్రారంభించారు. గ్రామీణాభిమురికి ప్రాధాన్యమిస్తూ పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి

**ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత, జెవివి రమేష్**




చౌటుప్పల్ మే 21 (నగర నిజం) : విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, మే 21 ఈరోజు నుండి 25 వరకు జరుగు జిల్లా క్లాసులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత, జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్ అన్నారు. బుధవారం రోజున చౌటుప్పల్ లోని చందన హైస్కూల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ జిల్లాస్థాయి క్లాసులు మే 21 నుండి 25 వరకు జరుగుతున్నాయి. మొదటి క్లాసు శాస్త్రి ఆలోచన క్లాసును జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్ బోధించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని, పాలక ప్రభుత్వాలు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యా విధానం అమలువైతే బడుగు బలహీన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫెలోషిప్లను భర్తీ చేయాలని అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా పాలన చెప్పి అధికారం లోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న గాని విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక విద్యార్థులకు చదువు దూరమయ్యే పరిస్థితి నెలకొందని రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించాలని, విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనపై అలవాటు చేసుకోవాలని, చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమాజ మార్పు కోసం, సంఘ విస్తరణ కోసం విద్యార్థుల ఆలోచనలను మార్చే విధంగా ఈ శిక్షణ తరగతులు ఎంతో తోడ్పాటు అందిస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధన్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి తెగుళ్ల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, మాజీ జిల్లా నాయకులు తడక మోహన్, జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్ మైసొల్ల నరేందర్, మాజీ మండల అధ్యక్షులు బర్రె రాజు, పిఎన్ఎమ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, వరుణ్,నందు,శివ,కార్తీక్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మెకానిక్ శ్రీనున్న



వనపర్తి జిల్లా: నగర నిజం మే 21 వనపర్తి పట్టణంలోని ఆర్ జి గార్డెన్లో విద్యార్థి నాయకుడు హేమంత్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు బుధవారం నాడు వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మెకానిక్ శ్రీను, భారత రాష్ట్ర సమితి జిల్లా విద్యార్థి నాయకుడు హేమంత్ తో తన అనుచరులతో కలసి పాల్గొని నూతన వధూవరులను ఆప్యాయంగా పలకరించి వారి వైవాహిక జీవితం సుఖ,సంతోషలతో ఉండాలని, హేమంత్ అన్ని రంగలాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించరు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రసాయనాల వినియోగం గురించి అవగాహన కార్యక్రమం





హైదరాబాద్/నగరనిజం: రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం లో భాగంగా మజీద్ పూర్ గ్రామం, అబ్దుల్లాపుర్మెట్ మండలం రంగా రెడ్డి జిల్లా రైతులకు వ్యవసాయం లో వివిధ అంశాలపైన అవగాహన కల్పించడం జరిగింది.పంటల్లో యూరియా మరియు రసాయనాల వినియోగం, విత్తనం, రసాయనాల కొనుగోలు చేసేటప్పుడు రసీదులను భద్రపరచడం, నేల సారం పెంచే విధానాలు, పంట మార్పిడి, చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ సంరక్షణ గురించి డా. కె కవిత, ప్రధాన శాస్త్రవేత్త మరియు డా. ఎన్ జెమీమా శాస్త్రవేత్త, సస్యరక్షణ అవశేషాల విభాగము, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాయం, రాజేంద్రనగర్ వివరించడం జరిగింది.గ్రామ రైతులు సాగు లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తెలపడం జరిగింది. భూసార పరీక్షలు, సకశేరుకాల యాజమాన్యం మరియు విత్తనాలు కొనుగోలు గురించి సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి , ఐ పల్లవి, మండల వ్యవసాయ అధికారి, రఘుపతి, వ్యవసాయవిస్తరణ అధికారి, ఎన్ రాఘవేందర్ పంచాయత్ కార్యదర్శి, కారోబార్ ఉపేందర్, వ్యవసాయ విద్యార్థులు అనూష, ప్రవల్లిక మరియు మాజిదపూర్ గ్రామ రైతులు సత్తయ్య, లక్ష్మయ్య, పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొన్నారు.

# పుట్టు చీర -పుట్టు పంచె-శుభకార్యంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్**
**మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవి**



వనపర్తి జిల్లా నగర నిజం మే 21 పాన్ గల్ మండలం రాయినిపల్లి గ్రామానికి చెందిన హెమాద్రి నాయుడు ఆహ్వానం మేరకు బుధవారం నాడు పాల్గొని వారి చిన్నారుల పుట్టు చీర మరియు పుట్టు పంచె వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపులాపూర్ పుల్లారావు,రేమద్దుల గోపాల్ రావు, భక్కీరెడ్డి, జమాపూర్ మాజీ సర్పంచ్ నాగరాజు, గోపులాపూర్ మాజీ సర్పంచ్, వాల్మీకి నాయుడు, పి ఎ సి ఎస్ డైరెక్టర్ ఉస్మాన్,జల్మాజేడు, నరేందర్ గౌడ్, ఎస్సై విజయభాస్కర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ననాజీపూర్‌లో స్మశాన వాటిక కబ్జా....?

**సమాధులు ధ్వంసం చేసి రోడ్డు నిర్మాణం, ఫెన్సింగ్ వేసిన స్థానికులు**
**శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన మైనార్టీ నాయకులు**
**ఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టిన శంషాబాద్ రూరల్ పోలీసులు**










రాజేంద్రనగర్, మే 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో నానాజీపూర్ గ్రామంలో స్మశాన వాటికను కబ్జా చేశారంటూ పలువురు గ్రామస్తులు శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తరతరాలుగా ఉన్న సమాధులను పెకిలించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు నిర్మాణం చేపట్టారని స్థానిక మైనార్టీ నేతలు మహమ్మద్ జాఫర్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ బాబు, తదితరులు బుధవారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శంషాబాద్ మండలం లోని ననాజీపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 67 లోని సుమారు 22 గుంటల స్థలంలో తరతరాలుగా తమ పూర్వీకుల సమాధులు ఉన్నాయని మహమ్మద్ జాఫర్, మహమ్మద్ అహ్మద్ తదితరులు తెలిపారు. స్మశాన వాటిక స్థలం సర్వే చేపట్టాల్సిందిగా తాము ఇప్పటికే శంషాబాద్ ఎమ్మార్వో కు విజ్ఞప్తి చేయడం జరిగిందని వారు వివరించారు. ఇదిలా ఉండగా ననాజీపూర్ గ్రామానికే చెందిన మహమ్మద్ అప్సర్ అతని కుటుంబీకులు సర్వే నెంబర్ 67 లోని స్మశాన వాటికను కబ్జా చేశారని మహమ్మద్ జాఫర్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ బాబు ఆరోపించారు. అయితే రాత్రికి రాత్రి స్మశాన వాటికలోని తమ పూర్వీకుల సమాధులను ధ్వంసం చేసి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు ఫెన్సింగ్ వేశారని వారు శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించడం లో జాప్యం చేయడం కారణంగా స్మశాన వాటికి ఆక్రమణకు గురైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్మశాన వాటికలోని సమాధులను ధ్వంసం చేసి ఆక్రమించుకున్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలనిమహమ్మద్ జాఫర్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ బాబు, పోలీసులను కోరారు. మరోవైపు ఫిర్యాదు అనుకున్న శంషాబాద్ రూరల్ పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# అకాలంగా భారీ వర్షం భీభత్సం సృష్టించింది.



మొయినాబాద్,మే 21(నగర నిజం): బుధవారం మండల, మున్సిపల్ పరిధిలోని ఆయా గ్రామాల్లో ఒక్కసారిగా భారీ వర్షం కురియడంతో ప్రజలు, వాహనాదారులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రహదారులు వరద నీటితో నిండి కుంటల్లా తలపించాయి. హైదరాబాద్- బీజాపూర్ రహదారి హిమాయత్ నగర్ పరిధిలోని గండిపేట చౌరస్తా మజీదు వద్ద విద్యాజ్యోతి కళాశాల ముందు, ఎన్కెపల్లి చౌరస్తా సమీపంలో, హిమాయత్ నగర్ చౌరస్తా ఉడిపి హెూటల్ ముందు వరద నిరుభారీగా చేరి వాహనాదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. కిలో మీటరు పోడవు వాహనాలు నిలిచిపోయి వరద నీటిలో వేగాన్ని తగ్గిస్తు వెళ్లారు. హిమాయత్ నగర్ చౌరస్తాలో వరద నీరు హెూటల్స్, పండ్ల దుకాణాల్లోకి చేరాయి. ఎదురుగా ఉన్న కల్వర్టు పైపులైన్ పగిలి ఫౌంటెన్ గా మారి రహదారి అంతా జలమయంగా మారింది. హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. పగిలిన పైపులైన్లో వస్తున్ననీటిని చూసి చుట్టు పక్కల ఉన్న ప్రజలంతా ఆసక్తిగా తిలకించారు. మధ్యాహ్నం వేళ కురిసిన ఈ వర్షం దాదాపు రెండు గంటల పాటు పడింది. మండల పరిధిలోని అమ్డాపూర్, బాకారం, కాశీంబౌలి, నక్కలపల్లి, ఆయా గ్రామాల్లో వర్షం కురియడంతో వాతావరణం అంతా ఒక్కసారిగా చల్లబడింది. ఈదురు గాలులు లేకపోవడంతో ఎలాంటి విద్యుత్ అంతరాయం, ఎక్కడ చెట్లు నెలకొరగడం జరగలేదు.


# ఘనంగా మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి




మొయినాబాద్, మే 21 (నగర నిజం): నవ భారత నిర్మాత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి కాలె యాదయ్యతో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసుధన్రెడ్డి పాల్గొని పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార చైర్మన్ మహేందరముదిరాజ్, వీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు గడ్డం వెంకట్రెడ్డి, పట్నం రాంరెడ్డి, రాజు గౌడ్, వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐటీ రంగాన్ని పునాదులు వేసిన మార్గదర్శి రాజీవ్ గాంధీ అని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ భరత్, టీపీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త జైపాల్రెడ్డిలు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలిచిన అపద్బాందవుడు అని అన్నారు. భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేశారని కొనియాడారు. అసమ సమాజంగా ఉన్న భారతదేశాన్ని ఒకేతాటిపై నిలిచిప మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరీ సతీష్, కొత్త జైపాల్రెడ్డి, మర్రి రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణయ్య, అశోక్యాదవ్, సంజీవరెడ్డి, మహేందర్రెడ్డి, భద్రప్ప, దారెడ్డి కృష్ణారెడ్డి, కేబుల్రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జే.రవి గౌడ్ తమ్మునిడు వివాహా వేడుకలలో పాల్గొన్న మాజీ ఎంపీపీ యం.శివశంకర్ గౌడ్





షాద్నగర్ ప్రతినిధి మే 21 నగర నిజం శంషాబాద్ మండలం పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన జె.రవి గౌడ్ తమ్మునిడు నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన చేగురి నవీన్ చెల్లెలు వివాహా వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్,... వారి వెంట ఎం లక్ష్మయ్య గౌడ్, రామచంద్రయ్య గౌడ్, ఉడుగుల శ్రీనివాస్ గౌడ్, కే రాజేష్ గౌడ్, ఎం రాజు గౌడ్, ఎం శ్రీనివాస్ గౌడ్, ఏం యాదగిరి గౌడ్, అన్నారం నరసింహ గౌడ్, బంటారం బాలరాజ్ గౌడ్, కొందరు రాజు గౌడ్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, చందు, తదితరులు ఉన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం మానుకోవాలి

**ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేయాలి**
**బ్రాహ్మణపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండ్రు శ్రీనివాస్**



ఇబ్రహీంపట్నం, మే 21 ( నగరనిజం ) : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలని బ్రాహ్మణపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండ్రు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్ర ఆదాయం కోసం పెంచిన మద్యం ధరలు వెంటనే తగ్గించాలని కోరారు. గ్రామాలలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి.. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. గత ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ కాలయాపన చేస్తుందని విమర్శించారు. పెంచిన మద్యం ధరలను తక్షణమే తగ్గించి ప్రజలపై భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి.. అందాల పోటీలు నిర్వహించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లను పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరారు. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి

**రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడుచుకోవాలి**
**తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, మే 21 ( నగరనిజం ) : భారతదేశానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తట్టి అన్నారం 16 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని వారు తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో సంస్కరణలకు నాంది పలికిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. నేడు భారతదేశం ఐటి రంగంలో అగ్రభాగాన నిలిచిందంటే అదే రాజీవ్ గాంధీ పుణ్యమేనని అన్నారు. రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. దేశ ప్రజల గుండెల్లో రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచారన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం రాజీవ్ గాంధీ రూపం పలుకరిస్తూనే ఉంటుందని తెలిపారు. ఐటీ రంగానికి పునాదులు వేసిన దూరదర్శిని రాజీవ్ గాంధీనేనని చెప్పారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రభుత్వ బడులల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

**అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలి**
**ప్రభుత్వ పాఠశాలల్లో బోధన తీరును మెరుగుపరచాలి**
**బడిబాట ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచాలి**
**డ్రగ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలి**
**రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్ రావు**
**గురుకుల విద్యా పీట్ పాఠశాలలో శిక్షణా కార్యక్రమాలు**





ఇబ్రహీంపట్నం, మే 21 ( నగరనిజం ) : ప్రభుత్వ పాఠశాలల్లో బోధన తీరును మెరుగుపరచాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, యాచారం మండలం ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయులందరికీ ఐదు రోజులు( కెపాసిటీ బిల్డింగ్ ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు) అనే అంశంపై ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్యాపీట్ పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు బుధవారం జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు హాజరై మాట్లాడారు... ఉపాధ్యాయులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బోధనా తీరును మెరుగుపరచుకోవాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. అత్యాధునిక సాంకేతికను జోడించి బోధించడం అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలకు బడుగు బలహీన వర్గాల విద్యార్థులు వస్తున్నారు కావున, వారిలో బడి పట్ల విశ్వాసం నమ్మకం పెంచే విధంగా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. విద్యాసంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ విద్య వైపు ప్రభుత్వ బడులు ముందుకు వెళుతున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులందరికీ సమాజానికి విషయాలన్నీ తెలియజేసి ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేయాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న డ్రగ్స్ మహమ్మారి భూతాన్ని తెలంగాణ రాష్ట్రం నుంచి తరిమి వేసేటట్లు ప్రతి ఒక్కరిలో అవగాహన కార్యక్రమాలు పెంచి పాఠశాలల స్థాయి నుంచి డ్రగ్స్ నిరోధించే విధంగా విద్యార్థులలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ హీర్య నాయక్, యాచారం మండల విద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, గురుకుల విద్యాపీట్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డిస్టిక్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ వరకల పరమేష్, ఎస్.నరసింహ, మండల రిసోర్స్ పర్సన్స్, 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి

**నివాళులర్పించిన తాండూర్ కాంగ్రెస్ నాయకులు..**





నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 21:: మాజీ ప్రధాని , స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశ అభివృద్ధికి మార్గదర్శకుడిగా నిలిచారని తాండూర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం రాజీవ్ కాలనిలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనవిగ్రహానికి తాండూర్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆధునిక భారత స్వాప్నికుడు.. గొప్ప నాయకుడిగా రాజీవ్ గాంధీని అభివర్ణించారు. ఆయన ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికకు రాజీవ్ గాంధీ ఆద్యుడని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హబీబ్ లాల, మాజీ ఫ్లోర్ లీడర్ రవికుమార్,మాజీ కౌన్సిలర్లు ,తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఖచ్చి ఓవైసీ, నాయకులు బాతుల వెంకటేశ్, జిలాని, ఇనాయత్ పాషా, సయ్యద్ ఖాజీ, అఖిల్ బాబా, యూసుఫ్, సయ్యద్ గౌస్ లాల, రిజ్వానా బేగం,బాబా, అనాస్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లచెరువుపై మొక్కలు నాటి సంరక్షించాలి..

**తాండూర్మున్సిపల్ కమిషనర్ విక్రమసింహ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 21:అమృత్2.0 పథకంలో భాగంగా తాండూర్ పట్టణ ప్రజలకు తాగునీరు, మంచి వాతావరణాన్ని అందించేందుకు అమృత్ మిత్రలు పని చేయాలని తాండూరు మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి అన్నారు. పట్టణంలోని గొల్ల చెరువు కట్టపై అమృత్ మిత్రలతో అవగాహన సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2038 నాటికి ప్రజలందరికి తాగునీరు , మొక్కలు నాటి ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలనే ఉద్దేశంతో అమృత్2.0 పథకాన్ని అమలుచేయడం జరిగిందని వివరించారు. గొల్ల చెరువు కట్టపై మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అమృత్ మిత్రలపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ డిఈ మణిపాల్, మెప్మా రాజేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల తదితరులు పాల్గొన్నారు.

## 100 వాహనాలతో భారీ ఎత్తున సరస్వతి పుష్కరాలకు చేరుకున్న కాలేశ్వర ముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



మహబూబ్నగర్ జిల్లా నగర నిజం మే 21 జడ్చర్ల నియోజకవర్గం బుధవారం నాడు కాలేశ్వర ముక్తేశ్వర ఆలయ నికి భారీ ఎత్తున బయలుదేరి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు మరియు రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.
మంత్రి శ్రీధర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కాళేశ్వరం చేరుకున్న అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా త్రివేణి సంగమంలో స్నానం ఆచరించారు.సరస్వతీ పుష్కరాలలో సామాన్యమైన ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ కిధన్యవాదాలు తెలిపారుఎమ్మెల్యే తో పాటుగా జడ్చర్ల నియోజకవర్గం నుంచి వందలాది మంది కాంగ్రెస్ నేతలు మరియు అభిమానులు తదితరులు ఈ పూజ పురస్కారంలో కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు


**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం విజయవంతం**
**సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి**
**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**
**రాష్ట్ర స్పోర్ట్స్ అత్తారిటి చైర్మన్ శివసేన రెడ్డి**





వనపర్తి జిల్లా: నగర నిజం మే 21వనపర్తి పట్టణంలోని కళ్యాణ బుధవారం నాడు సాయిఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారువనపర్తి నియోజకవర్గంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కుటుంబ తగాదాలు ఉన్నాయంటూ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని వారందరికీ ఈ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశమే చంపపెట్టు కావాలని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో చేస్తుందని ఇలాంటి ప్రజా సంక్షేమం కోరే పార్టీలో పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారుటి పి సి సి ఆదేశాల మేరకు పరిశీలకులు సంజయ్ ముదిరాజ్, గౌరీ సతీష్ గార్ల సమక్షంలో నిర్వహిస్తున్న ఈ విస్తృతచారి సమావేశం కాంగ్రెస్ పార్టీ ఐక్యతను చాటి చెప్తుందని ఆయన పేర్కొన్నారుకాంగ్రెస్ పార్టీ పదవులు ఆశించే ప్రతి ఒక్కరు ఒక్కొక్కరుగా దరఖాస్తు చేసుకుంటే పార్టీకి సులభతరం అవుతుందని గ్రామ అధ్యక్షుడు, మండలాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షులకు సంబంధించి పదవుల ఆశించే వారందరూ గ్రామస్థాయిలోనే పూర్తిస్థాయి సమన్వయంతో పేర్లను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే సూచించారునేడు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని.. ఆర్టిసి బస్సులో మహిళల ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, 500 కే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు 12 వేల రూపాయల పంపిణీ పథకం, రైతు భరోసా, రాష్ట్రానికే తలమానికంగా చెప్పుకునే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఏర్పాటుచేసే సోలార్ ప్లాంట్లు, మహిళా సంఘాల బలోపేతం కోసం చేసే ఆర్టీసీ బస్సులో కొనుగోలు, ఈ విధంగా మహిళా అభ్యున్నతి కోసం 10 లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారుప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా ప్రతినిధులు వెనుకబడి పోతున్నారని ప్రతి ఒక్కరు పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారుగత పదేళ్ల కాలంలో బి ఆర్ ఎస్ పార్టీ చేసిందేమీ లేదని, ప్యాకేజీ నెంబర్ 27, బీమా ఫేస్ 1 ఫేస్ 2, గుడిపల్లి రిజర్వాయర్, కల్వకుర్తి ఎత్తిపోతల లాంటి అనేక ప్రాజెక్టుల నిర్మాణంలో డాక్టర్ చిన్నారెడ్డి పాత్ర ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారుకాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులకు అక్కడక్కడ చిన్నచిన్న బొక్కలు పెట్టి తామే వనపర్తి నియోజకవర్గాని సాగునీ రందించామని గొప్పలు చెప్పడం హాస్యాస్పదమన్నారుమార్చ్ 2 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వచ్చిన సందర్భంలో 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని 500 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, 100 కోట్లతో రోడ్ల నిర్మాణం 50 కోట్లతో గ్రామీణ రోడ్ల నిర్మాణం, వసతి గృహాల నిర్మాణం లాంటి మరెన్నో పథకాలకు శంకుస్థాపనలు చేసుకున్న అభివృద్ధి జరగలేదంటూ సోషల్ మీడియా వేదికగా నిస్సిగ్గుగా ప్రచారం చేయడం వారికే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే విమర్శించారురాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని వేరే వారికి అవకాశం ఇస్తే కాళ్లలో కట్టే పెట్టి అభివృద్ధికి ఆటంకాలుగా మారతారని ఎమ్మెల్యే తెలిపారుకార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , ఆదిత్య రెడ్డి ,టి పి సి సి పరిశీలకులు సంజీవ్ ముదిరాజ్ గౌరీ సతీష్ , వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , పి సి సి డెలిగేట్ శంకర్ ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ , వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ గారు ప్రభుత్ ప్లీడరు కిరణ్ కుమార్ వనపర్తి జిల్లా దిశా కమిటీ సభ్యులు ధనలక్ష్మి శంకర్ నాయక్ మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, సింగిల్ అధ్యక్షులు , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్జీవోస్ కాలనీలోని గణేష్ దేవాలయంలో ఈనెల 21 తేదీ నుండి 27 తేది వరకు బ్రహ్మోత్సవాలు





వనస్థలిపురం/నగర నిజం : వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీ లోని గణేష్ దేవాలయ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ గణేష్ దేవాలయంలో ఈనెల 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు సప్తవింశతితమ 27వ వార్షిక బ్రహ్మోత్సవ సహిత దివ్య కళ్యాణ మహోత్సవాలు ఎంతో ఘనంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా మొదటి రోజు బుధవారం నాడు ఆలయ శుద్ధి, గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, దీక్షాధారణలు, ఆరాధనలు ప్రసాద వితరణ, అగ్ని మతనము, అగ్ని ప్రతిష్టాపనలు, మూలమంత్ర హోమములు, ధ్వజారోహణము, నీరాజన మంత్రపుష్పములు ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన కార్యదర్శి పీవీకే సోమయాజులు మాట్లాడుతూ మహోత్సవంలో భాగంగా ప్రతిరోజు విశిష్టమైన పూజలు ఉంటాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఘనంగా బ్రహ్మోత్సవ మహోత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ మహోత్సవంలో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. తమకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఆ విగ్నేశ్వరుడు దయ వల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహబూబ్ నగర్ పట్టణంలో పలుచోట్ల వర్షాం కురిసిన సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ :జిల్లా నగర నిజం మే 21:పట్టణం లోని బుధవారం నాడు పలు ప్రాంతాల్లో భారీగా వర్షం కురిసింది. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకుల తో కలిసి వర్షం కురిసిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహబూబ్ నగర్ లో డ్రైనేజీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తో పాటు టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఫయాజ్,అజ్మత్ అలి, సిజె బెనహార్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్,నాయకులు అవేజ్, జేసిఆర్,అక్బర్, ఇమ్రాన్, చర్ల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఎర్రమట్టి తవ్వకాలతో ఖాళీ అవుతున్న కేశపల్లి చెరువు

**అనుమతులు కొంత మేరకు ఉన్న సప్లై ఇష్టానుసారం**
**నవాబుపేట్ నుండి భాగ్యనగర పరిసర ప్రాంతాలకు ఎర్ర మట్టి తరలింపు**
**అధికారుల పర్యవేక్షణ శూన్యం**
**రైతుల పేరుతో ఇష్టానుసారంగా మట్టి తరలింపు**
**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 22 నగరనిజం : వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని కేశపల్లి చెరువులో ఎర్రమట్టిని దళారులు ఇష్టానుసారంగా చెరువులోని మట్టిని తరలిస్తున్న సంబంధిత అధికారులు పర్యవేక్షించడంలో జాప్యం జరుగుతుందని మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల పంట పొలాలకు కొట్టవలసిన చెరువులోని మట్టిని హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు తరలిస్తున్న కూడా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం సరైన విధానం కాదని ప్రజలు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఓ కన్వెన్షన్ హాల్ కు మండలానికి కూత పెట్టు దూరంలో ఉన్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు ఉండటం ఎంతవరకు సరైందో అధికారులే ఆలోచించాలన్నారు. మట్టి తవ్వకాలకు సంబంధించిన సంబంధిత అధికారులు ఎంతవరకు పర్మిషన్లు ఇస్తున్నారో కూడా పర్యవేక్షించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్య వహిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నవాబుపేట్ మండల పరిధిలో నుండి భాగ్యనగర చుట్టు పరిసర ప్రాంతాలకు ఎర్రమట్టిన తరలిస్తున్న కానీ నవాబుపేట్ మండలం నుండి భాగ్యనగరం వరకు పర్యవేక్షించవలసిన సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వలన దళారులు ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్నారని మండల ప్రజలు అంటున్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు

**అంబేద్కర్ జయంతిని ప్రపంచ జ్ఞానవంతమైన రోజుగా జరపడం చాలా గర్వకారణం**



మెదక్ బ్యూరో/నగర నిజం: సమాజంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని విస్తరింపజేయాలని సమాజంలో ప్రతి ఒక్కరు చదువుకొని ఆర్థిక సామాజిక రంగాలలో ఎదగాల్సిన అవసరం ఉందని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు బుధవారం మెదక్ నియోజకవర్గంలోని చిన్న శంకరంపేట మండలం , గజగట్లపల్లి గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమల వేసి నివాళులు అర్పించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం అందరం కృషి చేయాలని రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రావడం జరిగిందని. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అయినను హైదరాబాదు నడిబొడ్డున పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు అంబేద్కర్ యొక్క ఆలోచన విధానాన్ని కలిగి సమాజంలో సమానత్వాన్ని కోరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలను విస్తరింపజేసి పేద బడుగు బలహీన వర్గాల పిల్లల అభ్యున్నత కోసం కేసీఆర్ గురుకుల పాఠశాలలో ఎన్నో ఆధునిక మార్పులు తీసుకురావడం జరిగిందని ఈరోజున విద్యార్థులు విద్యార్థులు ప్రపంచం మొత్తం తెలంగాణ పేరును నిలబెడుతున్నారని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే ఐక్యరాజ్యసమితి ఆయనను గుర్తించి ప్రపంచ జ్ఞానవంతమైన గుర్తించి ఆయన జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు శేరి సుభాష్ రెడ్డి, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి మండల తాజా మాజీ సర్పంచ్ లు తాజా మాజీ ఎంపీటీసీ లు, సొసైటీ చైర్మన్ లు, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్వాల్ గూడ భూధాన్ భూముల్లో అక్రమ నిర్మాణాలపై మంత్రి పొంగులేటికి గ్రామస్తుల ఫిర్యాదు

**స్థానిక మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేత గుంటి ప్రవీణ్ ఆధ్వర్యంలో మంత్రి పోగులేటిని కలిసిన గ్రామస్తులు**
**సర్వే నంబర్లు 1,4,5 భూదాన్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని మంత్రికి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**
**చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశం**







రాజేంద్రనగర్, మే 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ లో భూదాన్ భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. స్థానిక మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు ఆధ్వర్యంలో నాయకులు కొత్త కాపు నర్సింహారెడ్డి, శేఖర్ గుప్తా, నీరటి నరసింహ, పత్తి నర్సింగ్ రావు, చేవెళ్ల రాజేష్, ఎలీషా, అల్వాల అంజయ్య తదితర గ్రామస్తులు బుధవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు కొత్వాల్ గూడ గ్రామం లోని సర్వే నంబర్లు1,4,5 లోని భూధాన్ భూముల్లో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానిక మండల రెవెన్యూ అధికారులతో పాటు సంబంధిత జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తక్షణమే స్పందించి కొత్వాల్ గూడ భూదాన్ భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని ప్రసన్న లింగం యాదవ్, గుంటి ప్రవీణ్, కొత్త కాపు నర్సింహారెడ్డి, శేఖర్ గుప్తా తదితర నేతలు, గ్రామస్తులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు గ్రామస్తుల ఫిర్యాదుతో స్పందించిన మంత్రి పొంగులేటి..... విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గంధం మహేందర్, ఏ శ్రీనివాస్ యాదవ్, కొడిచర్ల శ్రీనివాస్ యాదవ్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# (బ్యాంకు ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులతో జాతీయ లోక్ అదాలత్ కొరకు సమన్వయ సమావేశం)



మెదక్ బ్యూరో/ నగర నిజం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గారి సూచనలతో, మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి సునీత రవీంద్ర రెడ్డి అధ్యక్షతన ఈ రోజు జిల్లా కోర్టు సంగారెడ్డి నందు ఇన్‌ఛార్జ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి.వి.ఆర్. తేజో కార్తీక్ గారి అధ్వర్యంలో బ్యాంకుబీ ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులతో ఈ వచ్చే నెల 14 వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి సునీత రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల 14 వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నందు మోటార్ వెహికల్ అక్సిడెంట్ కేసులుబీ బ్యాంకు మొండి బకాయిలు చిట్ ఫండ్ %జూ% కేసులు రాజీపడే అన్ని కేసులను త్వరితంగా పరిష్కారం అయ్యే విదంగా కేసులను ఎక్కువ సంఖ్యలో కేసులు పరిస్కరించేలా కృషి –చేయాలనీ కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశం నందు మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి సునీత రవీంద్ర రెడ్డిగారు ,ఇన్‌ఛార్జ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి .డి.వి.ఆర్. తేజో కార్తీక్ , బ్యాంకు, ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులు క్లైమేట్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై ఢిల్లీలో ఏర్పాటుచేసిన దేశంలోని జిల్లా కలెక్టర్లకు, ఇంజనీరింగ్ అధికారులకు జరిగిన చర్చ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో /నగర నిజం, మంగళవారం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పైన ఎంపిక చేయబడిన దేశంలోని వందమంది జిల్లా కలెక్టర్లకు, ఇంజనీరింగ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకున్న చర్యలను వివరిస్తూ నేషనల్ హైవే పై ఇంకా తీసుకోవలసిన భద్రతాచార్యులపై సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా కలెక్టర్, ఎస్పి ఆధ్వర్యంలోసంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని ఇంజనీరింగ్ అధికారులు పాటించే విధంగా రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తేపెద్ద ఎత్తున ప్రమాదాలు నివారించవచ్చు అని సూచించడం జరిగింది.

# జహీరాబాద్ నియోజకవర్గంలో సీఎం పర్యటన చరిత్రాత్మకం కావాలి

**సీఎం పర్యటనతో అభివృద్ధిలో జిల్లా రూపురేఖలు మారాలి**
**ప్రభుత్వ శాఖల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలి ,- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.**



మెదక్ బ్యూరో/నగర నిజంమంగళవారం ,సంగారెడ్డి జిల్లా. ఈనెల 23వ తారీఖున జహీరాబాద్ లో ముఖ్యమంత్రి పర్యటనపై కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఈ నెల 23వ తారీకున సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకం కావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో సంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో రూపురేఖలు మారుతాయన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సీఎం పర్యటన కోసం రూట్ మ్యాప్ ప్రణాళిక, సెక్యూరిటీ ,బందోబస్తు, బారికేడ్లు , ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు,హెలిప్యాడ్ , హెల్త్ క్యాంప్ లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో బసవేశ్వర విగ్రహావిష్కరణ, కేంద్రీయ విద్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవం, మహిళా పెట్రోల్ బంకు, జిల్లా అభివృద్ధికి కావలసిన కొన్ని కార్యక్రమాలను శంకుస్థాపనలు చేసి, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల పై ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి సభ లో పాల్గొంటారని తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాకు రావడం చాలా సంతోషమని జిల్లా అభివృద్ధిలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసుకుందామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జహీరాబాద్ నియోజకవర్గానికి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి ,ప్రజలందరికీ ఉపాధి కల్పించిందని గుర్తు చేశారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని పక్కా ప్రణాళికతో సీఎం పర్యటన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో గల ఐకేపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్.



మెదక్ బ్యూరో/ నగర నిజం: సిద్దిపేట 21 మే 20 25. గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో గల ఐకేపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అకాల వర్షాలతో తడిచిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలువ ఉండగా వెంటనే లారీలను రప్పించి హమాలీలతో లారీలో వరిధాన్యాన్ని లోడ్ చేయించి మిల్లులకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే దేశంతో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వ ఉంచకుండా వెంటవెంటనే మిల్లులకు రవాణా చేయాలని, ఆకస్మికంగా వచ్చే వర్షం నుండి ధాన్యాన్ని కవర్లతో కప్పి తడవకుండా చూడాలని, తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కాబట్టి ఆలస్యం చేయకుండా తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లులకు రవాణా చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహకులను ఆదేశించారు. అనంతరం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి జాలిగామ గ్రామానికి చెందిన పెద్ద రైతు సుధాకర్ సుమారు 30 ఎకరాలలో వరిధాన్యాన్ని లాభదాయంగా పండించినందుకు జిల్లా అదనపు కలెక్టర్ అభినందించి శాలువాతో సన్మానించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, స్థానిక తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సహచరులు, కాంగ్రెస్ పార్టీ నేతలు సోయిలేకుండా మాట్లాడుతున్నారు

**బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్**



హైద్రాబాద్ మే 21.సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సహచరులు, కాంగ్రెస్ పార్టీ నేతలు సోయిలేకుండా మాట్లాడుతున్నారనిబిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ విమర్శించారు.బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడుతూవారు చేస్తున్న విమర్శలను చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి... కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కించపరచేలా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు.కిషన్ రెడ్డి కార్యకర్త స్థాయి నుంచి కేంద్రమంత్రి స్థాయి వరకు ఎదిగారు.ఆయన మీలా సూట్‌కేసులు మోసిన వారు కాదు, బిజెపి సిద్ధాంతాన్ని మోసిన వారన్నారు.బిజెపి ఆలోచనను క్రమశిక్షణగా, పద్ధతిగా అవలంబించిన కిషన్ రెడ్డి పట్ల హీనంగా మాట్లాడటాన్ని ఖండించారు.దేశంలో యుద్ధ వాతావరణం ఉన్న సమయంలో కేబినెట్ మంత్రి దుప్పటి కప్పుకుని పడుకున్నాడని రేవంత్ రెడ్డి మాట్లాడటం సమాజం ఛీదరించే విధంగా ఉంది.రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడటం సబబు కాదని హెచ్చరించారు.కిషన్ రెడ్డి ప్రజలకు జవాబుదారీ., కానీ మీకు (రేవంత్‌కు) కాదు అని కుమార్ స్పష్టం చేశారు.అసలు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి ఉంటుందా, ఊడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇదే విషయాన్నికాంగ్రెస్‌మంత్రులు, ఇతర నాయకులు కూడా అనుకుంటున్నారు.అందాల పోటీలు జరిగినప్పుడు ప్యాలెస్‌లకు వెళ్లి డిన్నర్ చేయగలిగే తీరిక ఉన్న ముఖ్యమంత్రి, హైదరాబాద్‌లో అగ్నిప్రమాదంలో 17 మంది మరణించినా ఒక్కసారి పరామర్శించలేదు.బాధ్యతాయుతంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆ బాధిత కుటుంబాలను పరామర్శించారు.అగ్నిమాపక సిబ్బంది సమయానికి రాలేదని స్థానికులు చెబుతున్నారు.బీజేపీ ఎదుగుతున్న క్రమంలో ప్రజలను చులకనచేసేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు.తెలంగాణకు మొట్టమొదటి ద్రోహి కాంగ్రెస్ పార్టీనే. 1956లో తెలంగాణను ఆంధ్రాలో కలిపి చేసిన మొదటి ద్రోహం కాంగ్రెస్‌దే.ఆ ద్రోహాన్ని కడగడానికి తెలంగాణను తామే ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం విడ్డూరమన్నారుప్రజలు పోరాటం చేశాకే పార్లమెంటు తెలంగాణ కొత్త రాష్ట్రాన్ని ఇచ్చింది.యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణకు ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారు? ఎన్ని కోట్లు ఇచ్చారు? సమాధానం చెప్పాలని కుమార్ డిమాండ్ చేశారుగత యూపీఏ పాలనలో తెలంగాణకు ఇచ్చిన నిధుల కంటే... నరేంద్ర మోదీ పాలనలో తెలంగాణకు ఇచ్చిన నిధులపై లెక్కలుపెట్టి చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం.నిజంగా కాంగ్రెస్ నేతలకు చిత్తశుద్ధి ఉంటే, యూపీఏ కాలంలో ఇచ్చిన నిధులపై చర్చకు రావాలని సవాల్ విసిరారుఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనంతో తన స్థాయికి మించి దిగజారి కిషన్ రెడ్డి పట్ల మాట్లాడితే సహించబోమని హెచ్చరిస్తున్నామన్నారుకాంగ్రెస్ పార్టీ నేతల భాష తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జనసంఘ్ స్థాపితమైనప్పుడు, దేశానికి అవసరమైతే కార్యకర్తలంతా సైన్యంతో కలిసి పోరాటానికి సిద్ధమని చెప్పారు.పాకిస్థాన్‌తో మొదటి యుద్ధంలో జనసంఘ్ కార్యకర్తలు భారత సైన్యంతో కలిసి పోరాటం చేసి ప్రాణాలు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతమంది యుద్ధానికి వెళ్లారు? పోరాడారు?నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, భారత సైనికుల తలలు నరికిన ఘటనలు చాలానే జరిగాయి.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పాకిస్థాన్‌తో చర్చలు జరిపింది.నేడు నరేంద్ర మోదీ పాలనలో సరిహద్దుల్లో కాల్పులుజరిగినప్పుడు, రెట్టింపు ధీటైన ప్రతిస్పందన ఇవ్వబడింది.కనుక, కాంగ్రెస్ నేతలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి గారు కూడా తమ భాష తీరును మార్చుకోవాలి. లేకపోతే తప్పకుండాఅంతకన్నా రెట్టింపు స్థాయిలో బుద్ధిచెబుతామని కుమార్ హెచ్చరించారు.

# అర్హులకు రేషన్ కార్డులు, ఫింఛన్లు మంజూరు చేయాలి

**ఆరు గ్యారెంటీలతో మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి**
**బీఆర్ఎస్ హయంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం**
**పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు**



ఇబ్రహీంపట్నం, మే 21 ( నగరనిజం ) : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ ఆర్కేనగర్ తాజా మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు దుయ్యబట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఎన్నికల్లో అమలు కానీ, సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. రైతుభరోసా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పి మూడు ఎకరాల వరకే పరిమితం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కావొస్తున్నా ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కేవలం ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేయూత ద్వారా వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల చొప్పున అధికారంలోకి రాగానే పెంచి ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ పాత విధానాన్నే కొనసాగించడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలన్నారు. ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి

**రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడుచుకోవాలి**
**కేశంపేట్ తాజా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**



రంగారెడ్డి, మే 21 ( నగరనిజం ) : భారతదేశానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని కేశంపేట్ మండల తాజా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని వారు తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో సంస్కరణలకు నాంది పలికిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. నేడు భారతదేశం ఐటి రంగంలో అగ్రభాగాన నిలిచిందంటే అదే రాజీవ్ గాంధీ పుణ్యమేనని అన్నారు. రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. దేశ ప్రజల గుండెల్లో రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచారన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం రాజీవ్ గాంధీ రూపం పలుకరిస్తూనే ఉంటుందని తెలిపారు. ఐటీ రంగానికి పునాదులు వేసిన దూరదర్శిని రాజీవ్ గాంధీనేనని చెప్పారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు.

# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు మేలు**
**పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు**
**పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న**
**పోచారం ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత**



ఇబ్రహీంపట్నం, మే 21 ( నగరనిజం ) : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని,ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు జరుగుతుందని పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో ఎంపికైన 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, మరో వెయ్యి ఇల్లు అదనంగా ఇచ్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు అంధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అభివృద్ధి పూర్తిగా వెనకబడిపోయిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. పోచారం గ్రామానికి 24 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు ఆయన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పోచారం గ్రామంలో మరో 30 మంది అర్హులైన పేదలు ఉన్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. పేద ప్రజల కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలం యాదవ్, కోడూరి లింగారెడ్డి, చింతాకుల శివ, గ్యార మమత, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి

**రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడుచుకోవాలి**
**టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్**



ఇబ్రహీంపట్నం, మే 21 ( నగరనిజం ) : భారతదేశానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని వారు తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో సంస్కరణలకు నాంది పలికిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. నేడు భారతదేశం ఐటి రంగంలో అగ్రభాగాన నిలిచిందంటే అదే రాజీవ్ గాంధీ పుణ్యమేనని అన్నారు. రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. దేశ ప్రజల గుండెల్లో రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచారన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం రాజీవ్ గాంధీ రూపం పలుకరిస్తూనే ఉంటుందని తెలిపారు. ఐటీ రంగానికి పునాదులు వేసిన దూరదర్శిని రాజీవ్ గాంధీనేనని చెప్పారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి నందిగామ తాజా మాజీ ఎంపీపీ యం ప్రియాంక శివశంకర్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి మే 21 నగర నిజం భారతదేశానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని నందిగామ మండల తాజా మాజీ ఎంపీపీ యం ప్రియాంక శివశంకర్ గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ తాజా ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ... దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని వారు తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో సంస్కరణలకు నాంది పలికిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. నేడు భారతదేశం ఐటి రంగంలో అగ్రభాగాన నిలిచిందంటే అదే రాజీవ్ గాంధీ పుణ్యమేనని అన్నారు. రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు.

# రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

**అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు మంజూరు చేయాలి**
**కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈదమ్మల బలరాం**



ఇబ్రహీంపట్నం, మే 21 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులను సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈదమ్మల బలరాం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5 లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించిందని, దరఖాస్తులు స్వీకరణ పూర్తి అయిన తర్వాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్దిదారుల నోట్లో మట్టి కొట్టడమే అవుతుందని విమర్శించారు. కనీసం 10 లక్షల వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది నిరుద్యోగులకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదని అన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం రాజీవ యువ వికాసానికి షరతులు విధించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తక్షణమే రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధనను తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రుణాలు మంజూరు చేసి నిరుద్యోగులకు అండగా నిలవాలని ఆయన కోరారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**

నగరనిజం

22 గురువారం,నవంబర్,2025

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు రూపాయి కూడా లంచం ఇవ్వొద్దు

**పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**
**ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం**
**66 గజాల్లోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి**
**ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కట్టుకోవాలి**
**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత**



ఇబ్రహీంపట్నం, మే 21 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఏ ఒక్కరికీ రూపాయి కూడా లంచం ఇవ్వొద్దని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం, మున్సిపాలిటీలకు సంబంధించిన సుమారు 872 మంది ఎంపికైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామ పంచాయతీల వారిగా అర్హులైన లబ్దిదారుల జాబితాను సిద్ధం చేస్తున్నామని, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అంధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అభివృద్ధి పూర్తిగా వెనకబడిపోయిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని, మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎవరైనా ఇబ్బంది పెడితే నేరుగా తమకు ఫోన్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని చెప్పారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా అందిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేల ఇళ్లు నిర్మిస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. కేవలం 66 గజాల్లోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. లబ్ధిదారులు ఇళ్లను 45 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలన్నారు. ఇల్లు నిర్మించి మధ్యలో ఆపేస్తే ఆ ఇంటిని రద్దు చేసి అర్హులైన లబ్ధిదారుడికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చాంప్లానాయక్, ఆర్డీవో అనంత రెడ్డి, ఇంఛార్జి ఎంపీడీఓ జంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ కరుణాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేకర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, ఏసీపీ కేపీవీ రాజు, పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# విమానం ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ప్రయత్నించిన ప్రయాణికురాలి అరెస్ట్

**ప్రయాణికురాలు కర్ణాటక వాసిగా గుర్తింపు**
**ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించిన ఎయిర్ లైన్స్ సిబ్బంది**
**హైదరాబాద్ నుండి భువనేశ్వర్ వెళ్తున్న ఇండిగో విమానం లో ఘటన**




రాజేంద్రనగర్, మే 21(నగరనిజం ప్రతినిధి):హైదరాబాద్ నుండి భువనేశ్వర్ వెళ్తున్న ఇండిగో విమానం ఎమర్జెన్సీ డోర్ ను తెరిచేందుకు ప్రయత్నించిన ఓ మహిళా ప్రయాణికురాలి పై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితురాలు కర్ణాటక వాసిగా పోలీసులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.... కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ మహిళా ప్రయాణికురాలు శంషాబాద్ విమానాశ్రయం నుండి భువనేశ్వర్ వెళ్లడానికి ఇండిగో విమానంలో టికెట్ బుక్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలో విమానం టేకాఫ్ కు సిద్ధమవుతున్న తరుణంలో సదరు మహిళా ప్రయాణికురాలు విమానంలోని ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ తెర్చేందుకు ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన ఎయిర్లైన్స్ సిబ్బంది సదరు మహిళా ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. దీంతో నిందితురాలిన అరెస్టు చేసిన శంషాబాద్ విమానాశ్రయం ఔట్ పోస్ట్ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE